V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

RNI No : TGTEL/25/A1676

సోమవారం
27-07-2026

సంపుటి : 2 | సంచిక : 14 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

శక్తివంచన లేకుండా

పని చేస్తా

నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి

2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో

కేంద్రం వాటా ఇవ్వాలి

బకాయిలు ఒక్కరోజులో ఏర్పడినవి కాదు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన వారసత్వ సమస్య

ఆనాడు మౌనంగా ఉన్న బీజేపీ నేతలకు నేడు ప్రభుత్వాన్ని నిలదీసే నైతిక హక్కు లేదు

మంత్రి పొన్నం ప్రభాకర్

స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తాం

- కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని ప్రతిపాదించా
- సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు
- దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

విశ్వంభర, హైదరాబాద్ :
రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమం, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు.ఆదివారం జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన నియోప్లై బోల్ట్ యాక్సెసిబిలిటీ డివైజ్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెన్నెముక గాయ దివ్యాంగులు, ఇతర తీవ్ర వైకల్యం కలిగిన 90 మంది లబ్ధిదారులకు అత్యాధునిక సాంకేతికత రూపొందించిన ఈ మొబిలిటీ పరికరాలను అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (కార్యక్రమంలో భాగంగా హ్యుందాయ్ మోబిస్ సంస్థ ఆర్థిక సహకారంతో సుమారు ?1.26 కోట్ల వ్యయంతో, ఒక్కోటి సుమారు ?1.40 లక్షల విలువైన నియోప్లై బోల్ట్ పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్య సాధన కమిటీ విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ఇటీవల ట్రాన్స్‌జెండర్లకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం మాదిరిగానే, దివ్యాంగులకు కూడా కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని తాను ప్రతిపాదించానని తెలిపారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.మైనారిటీలకు ఉన్న విధంగానే దివ్యాంగులకు కూడా స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న మంత్రి, ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ పెంపు, సంక్షేమ పథకాల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖను మరింత బలోపేతం చేసేందుకు సమర్థులైన అధికారులను నియమిస్తూ సేవలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు.తీవ్ర వైకల్యం గల దివ్యాంగుల సంక్షేమంతో పాటు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్న SCIAT అధ్యక్షుడు షఫీ అహ్మద్ ఖాన్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

2లో

ఇకపై ఏ ఎన్నికల్లో పోటీచేయను

- రాజకీయ రంగం అవినీతిమయంగా మారిపోయింది
- అనారోగ్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకుంటున్నా
- ప్రజల తరపున గళం మాత్రం వినిపిస్తూనే ఉంటా
- కర్ణాటక మాజీ సీఎం సిద్ధరామయ్య

2లో

విశ్వంభర, నేషనల్ బ్యూరో: తాను 2028 అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఇకపై ఏ ఇతర ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని కర్ణాటక మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య ప్రకటించారు. రాజకీయ రంగం అవినీతిమయంగా మారిపోయిందని.. తనకూ వయసు పైబడటం, అనారోగ్య కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తనకు 79ఏళ్లని.. తన పదవీకాలం ఇంకా ఏడాదిన్నర పాటు ఉందని పేర్కొన్నారు. అప్పటికి తన వయసు 81-82 ఏళ్లకు చేరుకుంటుందన్నారు. ఆరోగ్యం బాగాలేక పోవడం వల్ల మునుపటిలా అదే ఉత్సాహంతో పనిచేయడం ఇక సాధ్యం కాదని వెల్లడించారు. అయితే ప్రజా జీవితంలో చురుకుగా ఉంటూ ప్రజల తరపున గళం మాత్రం వినిపిస్తూనే ఉంటానని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. 2028 నాటికి తన రాజకీయ ప్రస్థానం 50ఏళ్లకు చేరుకుంటుందని సిద్ధరామయ్య తెలిపారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించానని.. దశాబ్దాల కాలంలో ఎన్నో విజయాలు, ఓటములు చవిచూశానని పేర్కొన్నారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో తాను నమ్మిన సూత్రాలకు విరుద్ధంగా ఎప్పుడూ ప్రవర్తించలేదన్నారు. గతంలో తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు నియోజకవర్గ ప్రజలే స్వచ్ఛందంగా డబ్బు సమకూర్చేవారని సిద్ధరామయ్య తెలిపారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని.. ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రజలకు డబ్బు పంచాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు మద్దతుగా నిలిచిన కర్ణాటక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని నెలల క్రితం సిద్ధరామయ్య స్వచ్ఛందంగా కర్ణాటక సీఎం పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. అనంతరం ఆయనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది.

ప్రపంచ రక్షణ భాగస్వామిగా భారత్

- రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో కొత్త శిఖరాలకు చేరుకుంటోంది
- కార్గిల్ విజయ్ దివస్ దేశానికే గర్వకారణం
- పినాకా దీర్ఘశ్రేణి రాకెట్, కుశ క్షిపణిని విజయవంతంగా పరీక్షించాం
- కొన్ని రోజుల క్రితం ఐఎన్ఎస్ మహేంద్రగిరిని భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు
- ఈ యుద్ధనౌక తయారీలో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు
- ఇది పెరుగుతున్న 'ఆత్మనిర్భర్ భారత్' బలానికి ప్రతీక
- యువ ఆవిష్కర్తలు దూసుకెళ్తున్నారు
- దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను విజయవంతం
- కామన్వెల్త్ గేమ్స్‌లో భారత అథ్లెట్లు పతకాలు సాధించాలి
- పీవీ సింధు, టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టుకు అభినందనలు
- మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ

2లో

మార్కెట్ కమిటీలను పారదర్శకంగా తీర్చిదిద్దుతాం

2లో

- రైతులకు మెరుగైన సౌకర్యాలు, గిట్టుబాటు ధరలు కల్పించడమే లక్ష్యం
- వ్యవసాయ మార్కెట్ కమిటీల పనితీరుపై తనిఖీలు చేస్తున్నాం
- ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వారి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్?శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల పనితీరును సమగ్రంగా పరిశీలించేందుకు ఆరు ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేశారు. ఈ బృందాలు వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకుల నియంత్రణలో పనిచేస్తూ రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఈ వారం తనిఖీ చేయనున్నాయి.

2లో

మల్లన్న దర్శనం ఇక సులభం

- కొమురవెల్లిలో నూతన రైల్వేస్టేషన్ ప్రారంభం
- ప్రారంభించిన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్
- తీరనున్న భక్తుల ఇబ్బందులు

సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లిలో నూతన రైల్వేస్టేషన్‌ను కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఎంపీలు లక్ష్మణ్, రఘునందన్‌రావు, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో రైల్వేస్టేషన్‌ను ప్రారంభించడం చరిత్రాత్మక ఘట్టమన్నారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఈ స్టేషన్ ద్వారా ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుందని చెప్పారు.

విద్యార్థుల విజయాన్ని సీఎం ఖాతాలో వేసుకోవడం

సిగ్గుచేటు

- ఇది వెయ్యి శాతం విద్యార్థులు సాధించిన ఘన విజయం
- యువత హామీలపై ఎక్కడ నిలదీస్తారోనని ఊరేగింపులు
- మాట నిలబెట్టుకోకపోతే మిమ్మల్ని గద్దె దించటం ఖాయం
- 21 ఏళ్లకే పార్లమెంట్‌లో యువతకు అవకాశం
- కల్పించాలన్న జ్ఞానోదయం కలగటం సంతోషమే
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

విశ్వంభర, , తెలంగాణ బ్యూరో:
36 రోజులపాటు ఉద్యమం చేసి కేంద్రం దిగి వచ్చేలా విద్యార్థులు చేశారని.. తప్పనిసరి పరిస్థితుల్లో కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సిన స్థితి తెచ్చారని.. ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవటానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నించటం సిగ్గుచేటని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇది వెయ్యి శాతం విద్యార్థులు సాధించిన ఘన విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ఘనతను తాము సాధించినట్లు నాలుగు గంటలపాటు నగర వీధుల్లో సీఎం సహా కాంగ్రెస్ నాయకులు ఊరేగింపు చేశారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫెయిల్యూర్స్‌ను విద్యార్థులు ఎక్కడ నిలదీస్తారోనని ముందుగానే సీఎం బయటకు వచ్చి ఊరేగింపులు చేశారని ఆరోపించారు. విద్యార్థులు, యూత్‌ను పట్టించుకోని సీఎం.. 21 ఏళ్లకే యువత పార్లమెంట్‌లో ఉండేలా బిల్లు తెస్తామని చెబుతున్నారని తెలిపారు. 21 ఏళ్లకే పార్లమెంట్‌లో యువతకు అవకాశం కల్పించాలన్న జ్ఞానోదయం కలగటం సంతోషమే అయినప్పటికీ యువతకు ఇస్తామన్న 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అందుకే మిమ్మల్ని యువత నమ్మే అవకాశం లేదని తెలిపారు. అసెంబ్లీలో ఏ బిల్లు పెట్టినా కేంద్రం వద్ద ఆ బిల్లు పాస్ కాకుండా లాలూచీ పడుతున్నారని.. ఆ విషయం బీసీలకు, తెలంగాణ ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి అట్టహాసంగా వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. కొవ్వొత్తులు పట్టుకొని ఊరేగితే విద్యార్థులు నమ్మరని.. మీ చరిత్ర అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఇకనైనా యువతకు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఇదే యువత గద్దె దించుతారని హెచ్చరించారు.